1950 వరకు హైదరాబాద్ రాజ్ ప్రముఖ్‌గా కొనసాగింది ఎవరు?

జనవరి 10 తరువాయి

9. **నిశ్చితం (ఎ) – 1952 ఎన్నికల్లో బూర్గుల రామకృష్ణారావు మహబూబ్ నగర్ జిల్లాలోని షాద్‌నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యాడు. పూర్వపు వెల్లోడి ప్రభుత్వంలో రెవెన్యూ మంత్రిగా పనిచేశాడు**
కారణం (ఆర్) – 1952 ఎన్నికల్లో కమ్యూనిస్ట్‌ల పార్టీకి చెందిన నాయకుల చేతిలో ఓడిపోయిన తెలంగాణ ప్రముఖులు – సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, మాడపాటి హనుమంతరావు
ఎ) (ఎ), (ఆర్) సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, (ఆర్) సత్యం
జవాబు : బి

వివరణ – 1952 ఎన్నికల్లో బూర్గుల రామకృష్ణారావు మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యాడు. పూర్వపు వెల్లోడి ప్రభుత్వంలో రెవెన్యూ మంత్రిగా పనిచేశాడు.
- పీడీఎఫ్ పార్టీ నుంచి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు – రావి నారాయణ రెడ్డి, పెండ్యాల రాఘవరావు, బద్దం ఎల్లారెడ్డి, ఎస్ ఎం జయసూర్య.
- 1952 ఎన్నికల్లో కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నాయకుల చేతిలో ఓడిపోయిన తెలంగాణ ప్రముఖులు – సురవరం ప్రతాపరెడ్డి, జమలాపురం కేశవరావు, మాడపాటి హనుమంతరావు
- బూర్గుల మంత్రి వర్గంలో బ్రాహ్మణ మంత్రులను తొలగించి బ్రాహ్మణేతర మంత్రులను నియమించాలని ప్రభుత్వాన్ని కొండా వెంకట రంగారెడ్డి డిమాండ్ చేశారు.
- హైదరాబాద్ రాష్ట్రంలోని 16 జిల్లాల్లో మొత్తం 142 ఏకసభ్య నియోజకవర్గాలు, 33 ద్విసభ్య నియోజకవర్గాలు ఉన్నాయి.
- అంటే 33 ద్విసభ్య నియోజకవర్గాల్లో ఒక జనరల్ ప్రతినిధితో పాటు ఒక రిజర్వ్ ప్రతినిధి కూడా ఎన్నికవుతాడు.

10. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు స్పీకర్ – వీడీ దేశ్‌పాండే
2. హైదరాబాద్ డిప్యూటీ స్పీకర్ – పంపన గౌడ సక్రిప్ప (స్వతంత్ర అభ్యర్థి)
3. హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు ప్రతిపక్ష హోదాను పొందిన పార్టీ – పీడీఎఫ్
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనవి బి) 1, 3 సరైనవి
సి) 2, 3 సరైనవి డి) పైవన్నీ
జవాబు : సి

వివరణ – హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు స్పీకర్ – కాశీనాథరావు వైద్య
- హైదరాబాద్ డిప్యూటీ స్పీకర్ – పంపన గౌడ సక్రిప్ప (స్వతంత్ర అభ్యర్థి)
- హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు ప్రతిపక్ష హోదాను పొందిన పార్టీ – పీడీఎఫ్, ప్రతిపక్ష నాయకుడు వీడీ దేశ్‌పాండే (మరాఠ్వాడ ప్రాంతానికి చెందినవాడు)

11. **1950లో రాజ్యాంగం అమలు నాటికి దేశంలోని భూభాగాన్ని విభాగాలుగా ఏర్పాటు చేశారు. కింది వాటిలో సత్యమైనవి గుర్తించండి.**
ఎ. రాష్ట్రాలు – బ్రిటిష్ పాలిత ప్రాంతాలను గతంలో ఉన్న వాటిని ఈ విభాగంలో చేర్చారు
బి. రాష్ట్రాలు – ప్రత్యేకమైన శాసనసభలను కలిగిన స్వదేశీ సంస్థానాలను ఈ విభాగంలో చేర్చారు
సి. రాష్ట్రాలు – అండమాన్ నికోబార్ దీవులను ఈ భాగంలో చేర్చారు
డి. రాష్ట్రాలు – కొన్ని స్వదేశీ సంస్థానాలు, గతంలో ఉన్న చీఫ్ కమిషనరేట్ ప్రాంతాలు
ఎ) ఎ, బి బి) ఎ, బి, డి
సి) బి, సి డి) ఏదీకాదు
జవాబు : ఎ

వివరణ – పార్ట్ –ఎ రాష్ట్రాలు : బ్రిటిష్ పాలిత ప్రాంతాలను గతంలో ఉన్నవాటిని ఈ విభాగంలో చేర్చారు. సంఖ్య 9
- బి. రాష్ట్రాలు – ప్రత్యేకమైన శాసనసభలను కలిగిన స్వదేశీ సంస్థానాలను ఈ విభాగంలో చేర్చారు. సంఖ్య 9
- సి. రాష్ట్రాలు – కొన్ని స్వదేశీ సంస్థానాలు, గతంలో ఉన్న చీఫ్ కమిషనరేట్ ప్రాంతాలు. సంఖ్య 10
- డి. రాష్ట్రాలు – అండమాన్ నికోబార్ దీవులను ఈ భాగంలో చేర్చారు.. భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పుడు రాష్ట్రాల సంఖ్య 29

12. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1950, జనవరి 26న ఆమోదించిన భారత రాజ్యాంగంలోని రాష్ట్రాల 'బి' క్యాటగిరీ జాబితాలో హైదరాబాద్ రాష్ట్రాన్ని చేర్చారు
2. వెల్లోడి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1952, మార్చి 10న ఎన్నికల ద్వారా బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం ఏర్పడేవరకు కొనసాగారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : ఎ

వివరణ – 1950, జనవరి 26న ఆమోదించిన భారత రాజ్యాంగంలోని రాష్ట్రాల 'బి' క్యాటగిరీ జాబితాలో హైదరాబాద్ రాష్ట్రాన్ని చేర్చారు. అదేరోజు ఆఖరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ హైదరాబాద్ రాజ్ ప్రముఖ్ ఆరోజు వరకు హైదరాబాద్ రాజ్య ప్రధానమంత్రిగా ఉన్న సివిల్ సర్వీస్ అధికారి వెల్లోడి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.
- హైదరాబాద్ రాజ్యంపై భారతప్రభుత్వం 1948, సెప్టెంబర్ 17న సైనిక చర్య జరిపి, నిజాం కేబినెట్ రాజీనామాకు కారణమై రాజ్యాన్ని తమ నియంత్రణలోకి తెచ్చుకున్నా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో నిజాం ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కారణంగా మీర్ ఉస్మాన్ అలీఖాన్‌ని 1950, జనవరి 26 వరకు హైదరాబాద్ రాజ్ ప్రముఖ్‌గా కొనసాగించింది.
- వెల్లోడి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1952, మార్చి 6న ఎన్నికల ద్వారా బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వం ఏర్పడే వరకు కొనసాగారు. 1950లో రాజ్యాంగం అమలు నాటికి దేశంలోని భూభాగాన్ని నాలుగు విభాగాలుగా ఏర్పాటు చేశారు.

13. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ఎస్ కే థార్ కమిషన్ (1948, నవంబర్ 17) రాజ్యాంగ పరిషత్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ కమిటీని ప్రకటించారు
2. ఎస్ కే థార్ నేతృత్వంలోని పన్నాలాల్, జగత్ నారాయణ్ లాల్‌తో కూడిన కమిటీ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకించింది.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : బి

వివరణ – ఎస్ కే థార్ కమిషన్ రాజ్యాంగ పరిషత్ చైర్మన్ రాజేంద్రప్రసాద్ కమిటీని ప్రకటించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి ఎస్‌కే థార్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పరిచి భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును పరిశీలించాలని కోరారు. ఎస్‌కే థార్ నేతృత్వంలోని పన్నాలాల్, జగత్ నారాయణ్ లాల్‌తో కూడిన కమిటీ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును వ్యతిరేకించింది. భాషా ప్రాతిపదికన కాకుండా అభివృద్ధి, పాలనా సామర్థ్యం మొదలైన అంశాలపై మాత్రమే రాష్ట్రాలను విభజించాలని 1948, డిసెంబర్ 13న ఒక కమిటీ సూచించింది.
- థార్ కమిషన్ నివేదిక పట్ల ఆంధ్రాలో తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయి.

14. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1948, డిసెంబర్‌లో జైపూర్ కాంగ్రెస్ సమావేశంలో పునర్‌వ్యవస్థీకరణపై నెహ్రూ, పటేల్, పట్టాభిసీతారామయ్యతో ఒక కమిటీ ఏర్పరిచింది.
2. గొల్లపూడి సీతారామ శాస్త్రి నిరాహార దీక్ష : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు నిరాహార దీక్ష చేపట్టిన మొదటి వ్యక్తి. 1951, ఆగస్టు 15న దీక్ష ప్రారంభించాడు. 35 రోజుల అనంతరం ఆచార్య వినోబాభావే మధ్య వర్తిత్వం ద్వారా విరమించారు.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ –
- 1948, డిసెంబర్‌లో జైపూర్ కాంగ్రెస్ సమావేశం రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణపై నెహ్రూ, పటేల్, పట్టాభి సీతారామయ్యతో ఒక కమిటీ ఏర్పరిచింది. కేవలం భాషను మాత్రమే కాకుండా పరిపాలన, అభివృద్ధి, జాతీయ సమైక్యత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్రాల పునర్‌వ్యవస్థీకరణ జరపాలని జేవీపీ కమిటీ సూచించింది.
- (1949, ఏప్రిల్ 1), గొల్లపూడి సీతారామ శాస్త్రి నిరాహార దీక్ష : ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు నిరాహార దీక్ష చేపట్టిన మొదటి వ్యక్తి.
- 1951, ఆగస్టు 15న దీక్ష ప్రారంభం. 35 రోజుల అనంతరం ఆచార్య వినోబాభావే మధ్య వర్తిత్వం ద్వారా విరమించారు.
- పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష : 1952, అక్టోబర్ 19 నుంచి మద్రాస్‌లోని బులుసు సాంబమూర్తి గృహంలో పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించాడు.
- దీక్ష 50వ రోజున మద్రాస్‌ను సందర్శించిన నెహ్రూ మద్రాస్ వదులుకుంటే ప్రత్యేకాంధ్ర ఏర్పాటు కష్టం కాదని అభిప్రాయపడ్డాడు. 58 రోజుల అనంతరం 1952, డిసెంబర్ 15న పొట్టి శ్రీరాములు మరణంతో హింస, నిరసనలు పెరిగాయి.
- దీంతో డిసెంబర్ 19న నెహ్రూ ప్రత్యేకాంధ్ర రాష్ట్ర ఏర్పాటును పార్లమెంట్‌లో ప్రకటించారు.

15. **కింది వాటిలో సరైనది గుర్తించండి.**
వాదన (ఎ) – బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంపై జీ రాజారాం అనే శాసనసభ్యుడు 1952, డిసెంబర్ 17న అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు
కారణం (ఆర్) – ఈ తీర్మానాన్ని సేల్స్ ట్యాక్స్, సిర్పూర్ పరిశ్రమ, సిల్క్ పరిశ్రమల్లో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించడం వంటి కారణాల మూలంగా ప్రవేశపెట్టారు
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, (ఆర్) సత్యం
జవాబు : ఎ

వివరణ – బూర్గుల ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం 1952, మార్చి 6న ప్యాలెస్‌లో బూర్గుల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు.
- బూర్గుల రామకృష్ణారావు ప్రభుత్వంపై జీ రాజారాం అనే శాసనసభ్యుడు 1952, డిసెంబర్ 17న అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు.
- ఈ అవిశ్వాస తీర్మానానికి హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ ప్రతిపక్షనేత వీడీ దేశ్‌పాండే, ముఖ్దూం మొహినుద్దీన్ మద్దతు ప్రకటించారు.
- ఈ అవిశ్వాస తీర్మానాన్ని సేల్స్‌ట్యాక్స్, సిర్పూర్ పరిశ్రమ, సిల్క్ పరిశ్రమల్లో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా వ్యవహరించడం వంటి కారణాల మూలంగా ప్రవేశపెట్టారు.
- ఈ అవిశ్వాస తీర్మానంపై 1952, డిసెంబర్ 19న హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ ఓటింగ్‌ను నిర్వహిస్తే ఈ తీర్మానానికి అనుకూలంగా 77 మంది ఓటు వేయగా తీర్మానానికి వ్యతిరేకంగా 95 మంది ఓటు వేయడంతో ఈ తీర్మానం వీగిపోయింది.

16. **కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1952, హైదరాబాద్‌లో మొదటి సాధారణ ఎన్నికలు జరిగాయి.
2. హైదరాబాద్ రాష్ట్రంలో మొత్తం 142 నియోజకవర్గాలు ఉండేవి.
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి

వివరణ : 1952, హైదరాబాద్‌లో మొదటి సాధారణ ఎన్నికలు జరిగాయి.
- హైదరాబాద్ రాష్ట్రంలో మొత్తం 142 నియోజకవర్గాలు ఉండేవి.

గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

హిందుస్థాన్ పెట్రోలియంలో...

హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 234
- **పోస్టులు:** జూనియర్ ఎగ్జిక్యూటివ్
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, కెమికల్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఫిబ్రవరి 14
- **వెబ్‌సైట్:** https://www.hindustanpetroleum.com

అసిస్టెంట్ పోస్టులు...

దేశంలోని వివిధ పోర్టుల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ నోటిఫికేషన్ విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 30
- **పోస్టులు:** అసిస్టెంట్ సెక్రటరీ, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, అసిస్టెంట్ పర్సనల్ ఆఫీసర్, ఏఈఈ
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 31
- **వెబ్‌సైట్:** https://ipa.nic.in

సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశాలు

దేశవ్యాప్తంగా ఉన్న సైనిక్ స్కూల్స్‌లో 6,9వ తరగతుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంట్రన్స్ ప్రకటనను ఎన్‌టీఏ విడుదల చేసింది.
- **పరీక్ష పేరు:** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్–2025
- **ప్రవేశాలు కల్పించే తరగతులు:** 6, 9వ తరగతి
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 23
- **వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/ AISSEE

పోటీ పరీక్షల ప్రత్యేకం

- **జేఈఈ మెయిన్స్ లాస్ట్ మినిట్ టిప్స్, జనరల్ సైన్స్ & జీకే (గ్రూప్–డీ ప్రత్యేకం) కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.**

ఐఎన్ఎస్ తుశీల్ ఏ తరగతి యుద్ధనౌక?

గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. **అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం ఏ రోజున జరుపుకొంటారు?**
1) డిసెంబర్ 5 2) డిసెంబర్ 7
3) డిసెంబర్ 8 4) డిసెంబర్ 9

2. **క్షయవ్యాధి సంభవనీయతను పరిష్కరించడానికి వంద రోజుల ప్రచార కార్యక్రమాన్ని ఎవరు ప్రారంభించారు?**
1) మోదీ 2) అమిత్ షా
3) మనసుఖ్ మాండవీయ
4) జేపీ నడ్డా

3. **వోకార్డు మద్దతుతో ఇండస్ట్రీ రిసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ అభివృద్ధి చేసిన మొదటి స్వదేశీ యాంటీబయాటిక్ పేరు?**
1) Aminoglycosides
2) Nitrofurantoin
3) Nafithromycin
4) Trimethoprim

4. **ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు?**
1) కుశాల్ పెరేరా 2) షమ్మి సిల్వా
3) రణతుంగ 4) చరిత్ రజిత

5. **హర్యానా ముఖ్యమంత్రి నయాబ్‌సింగ్ సైనీ హర్యానాలోని కురుక్షేత్రలో అంతర్జాతీయ గీతా మహోత్సవాన్ని ఆవిష్కరించారు. 2024 ఇంటర్నేషనల్ గీతా మహోత్సవంలో ఏ దేశం భాగస్వామిగా ఉంది?**
1) నేపాల్ 2) టాంజానియా
3) ఒమన్ 4) ఫ్రాన్స్

6. **సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా రిలయన్స్ సెక్యూరిటీస్‌పై మార్కెట్ నిబంధనలు, స్టాక్ బ్రోకర్ నియమాలను ఉల్లంఘించినందుకు ఎంత ద్రవ్య పెనాల్టీని విధించింది?**
1) రూ. 5 లక్షలు 2) రూ. 9 లక్షలు
3) రూ. 22 లక్షలు 4) రూ. 50 లక్షలు

7. **గత డిసెంబర్‌లో నేషనల్ ఇ–గవర్నెన్స్ డివిజన్ ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ మొహాలీ సహకారంతో సీనియర లీడర్స్ కోసం డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ పేరుతో ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించింది, నేషనల్ ఇ–గవర్నెన్స్ డివిజన్ ఏ మంత్రిత్వ శాఖ కింద వస్తుంది?**
1) మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ
2) మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
3) మినిస్ట్రీ ఆఫ్ హోంఅఫైర్స్
4) మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ

8. **ఏ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫాం మోసపూరిత యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నుంచి రక్షణతో సహా డిజిటల్ మోసాలకు వ్యతిరేకంగా లావాదేవీలు కవరేజీని అందించడానికి రక్షణ ప్రణాళిక షీల్డ్‌ను ప్రారంభించింది?**
1) ఫోన్ పే 2) గూగుల్ పే
3) పేటీఎం 4) భారత్ పే

9. **ప్రత్యేక పరిష్కారం కోసం రూపొందించిన మహిళల ఆర్థిక అవసరాలు తీర్చడానికి ఏ బ్యాంకు ఏఆర్ఐఎస్ఈ ఉమెన్స్ సేవింగ్స్ ఖాతాను ప్రారంభించింది?**
1) ఐసీఐసీఐ బ్యాంకు
2) యస్ బ్యాంకు
3) యాక్సిస్ బ్యాంకు
4) హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు

10. **యూపీఐ లైట్‌లో ప్రతి లావాదేవీల పరిమితులను రూ.500 నుంచి ఎంతవరకు పెంచారు, యూపీఐ లైట్ మొత్తం వాలెట్ పరిమితి రూ.2000 నుంచి ఎంతకు పెంచారు?**
1) 1000:3000
2) 2000:5000
3) 1000:5000
4) 1000:10,000

11. **సౌదీ అరేబియాలోని రియాద్‌లోని ప్రాంతీయ సామాజిక భద్రతా ఫోరమ్ వినూత్నమైన సామాజిక భద్రతా కార్యక్రమాలకు గుర్తింపు పొందిన ఏ భారతీయ సంస్థ గుడ్ ప్రాక్టీస్ అవార్డు ఫర్ ఆసియా అండ్ పసిఫిక్ 2024 కింద బహుళ మెరిట్ సర్టిఫికెట్‌లను అందుకుంది?**
1) LIC 2) ESIC
3) PFRDA 4) EPFO

సమాధానాలు

1. 4	2. 4	3. 3	4. 2
5. 2	6. 2	7. 2	8. 4
9. 1	10. 3	11. 4	

1. **రిమ్‌టాల్బాజీన్ ఇమ్మాన్యుయేల్ జాడ్రాగో ఏ దేశ ప్రధానమంత్రిగా నియమితులయ్యారు?**
1) బుర్కినా ఫాసో 2) ఘనా
3) కెన్యా 4) నైజీరియా

2. **రైజింగ్ రాజస్థాన్ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ 2024 ఎక్కడ నిర్వహించారు?**
1) జైసల్మీర్ 2) జైపూర్
3) ఉదయ్‌పూర్ 4) జోధ్‌పూర్

3. **ఇండియా ఇంటర్నెట్ గవర్నెన్స్ ఫోరం 2024 థీమ్ ఏమిటి?**
1) Inclusive Internet for Digital India
2) Calibrating Bharat's digital agenda
3) Innovating Internet Governance for India
4) Leveraging Techae for Empowring Bharat

4. **ఇంధన సామర్థ్య ఉపకరణాలను ప్రోత్సహించేందుకు ఏ రాష్ట్ర ప్రభుత్వం ఉరజ్ వీర్ పథకాన్ని ప్రారంభించింది?**
1) ఏపీ 2) గుజరాత్
3) మహారాష్ట్ర 4) కర్ణాటక

5. **కమిషన్ ఆన్ నార్కోటిక్ డ్రగ్స్ 68వ సెషన్‌కు అధ్యక్షత వహించడానికి ఏ దేశం ఎంపికైంది?**
1) చైనా 2) రష్యా
3) ఇండియా 4) ఆస్ట్రేలియా

6. **ఐఎన్ఎస్ తుశీల్ ఏ తరగతి యుద్ధనౌక?**
1) శివాలిక్ క్లాస్ ఫ్రిగేట్
2) గోదావరి క్లాస్ ఫ్రిగేట్
3) హంటర్ క్లాస్ ఫ్రిగేట్
4) క్రివాక్ 3rd క్లాస్ ఫ్రిగేట్

7. **పానిపట్‌లో విద్యను మెరుగుపరచడం, మహిళలకు సాధికారత కల్పించడమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఏ పథకాన్ని ప్రారంభించారు?**
1) వన్ స్టాప్ సెంటర్
2) మహిళా శక్తి కేంద్ర
3) బీమా శక్తి యోజన
4) మిషన్ శక్తి

8. **ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?**
1) డిసెంబర్ 10 2) డిసెంబర్ 12
3) డిసెంబర్ 9 4) డిసెంబర్ 8

9. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పూచీకత్తు రహిత వ్యవసాయ రుణాల పరిమితి ప్రస్తుతం ఉన్న రూ.1.6 లక్షల నుంచి రుణ గ్రహీతకు ఎన్ని రూపాయలకు పెంచింది?**
1) రూ.2 లక్షలు 2) రూ.3 లక్షలు
3) రూ.4 లక్షలు 4) రూ.5 లక్షలు

10. **రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు 26వ గవర్నర్‌గా ఎవరు నియమితులయ్యారు?**
1) సంజయ్ మల్హోత్ర
2) శక్తికాంతదాస్
3) ఉర్జిత్ పటేల్
4) సంజయ్ మూర్తి

11. **మోర్గాన్ స్టాన్లీ నివేదిక ప్రకారం దేశ రిటైల్ ద్రవ్యోల్బణం నవంబర్‌లో ఎంత శాతానికి పడిపోయిందని అంచనా వేశారు?**
1) 5.53 శాతం 2) 6.21 శాతం
3) 5.23 శాతం 4) 4.64 శాతం

12. **ప్రధాని మోదీ ఓఎన్‌జీసీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ మారిటైమ్ సర్వైవల్ ట్రైనింగ్ సెంటర్‌ను ఎక్కడ ప్రారంభించారు?**
1) గుజరాత్ 2) గోవా
3) కొచ్చి 4) పారాదీప్

13. **రూ.6,200 కోట్ల రుణాలు సమీకరించడమే లక్ష్యంగా దేశ వ్యాప్తంగా ఎమ్ఎస్ఎమ్ఈ క్లస్టర్ ప్రోగ్రామ్‌ను హోస్ట్ చేస్తున్న ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు ఏది?**
1) ఎస్‌బీఐ 2) పీఎన్‌బీ
3) కెనరా బ్యాంకు
4) ఇండియన్ బ్యాంకు

14. **ఇండియన్ టెలివిజన్ అకాడమీ అవార్డ్స్ 2024, డిసెంబర్ 8న ముంబైలో జరిగింది. ఇందులో ప్రముఖ టీవీ నటుడిగా ఎవరు గుర్తింపు పొందారు?**
1) హర్షద్ చోప్డా
2) ప్రణాళి రాథోడ్
3) పుపోలి గంగూలి
4) స్వాతి లక్రా

సమాధానాలు

1. 1	2. 2	3. 3	4. 1
5. 3	6. 4	7. 3	8. 1
9. 1	10. 1	11. 1	12. 2
13. 3	14. 1		

1. **అంతర్జాతీయ పర్వత దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?**
1) డిసెంబర్ 11 2) డిసెంబర్ 10
3) డిసెంబర్ 14 4) డిసెంబర్ 18

2. **థాయ్‌లాండ్ టూరిజం అథారిటీ కోసం విప్రో, సీఎంఏఐ అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత డిజిటల్ అసిస్టెంట్ పేరు ఏమిటి?**
1) Chat tour 2) Sukjai
3) Travel genie
4) Ai explore

3. **2024, డిసెంబర్‌లో డీఆర్‌డీవోకు అప్పగించిన మానవరహిత ఉపరితల నౌక పేరు ఏమిటి?**
1) జల్ 2) జల్ దూత్
3) జల్ రక్షక్ 4) జల్ పారి

4. **ఇన్‌సాల్వెన్సీ, బ్యాంక్రప్సీ బోర్డ్ ఆఫ్ ఇండియాలో ఆర్బీఐ ప్రతినిధిగా ఎవరు నియమితులయ్యారు?**
1) శక్తికాంతదాస్ 2) వైభవ్ చతుర్వేది
3) రాజీవ్ కుమార్ 4) ఉర్జిత్ పటేల్

5. **యూఎన్‌జీఏ ఏ తేదీని ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించింది?**
1) డిసెంబర్ 17 2) డిసెంబర్ 18
3) డిసెంబర్ 21 4) డిసెంబర్ 19

6. **వెస్టన్ ఎయిర్ కమాండ్ కమాండర్స్ కాన్ఫరెన్స్ 2024 థీమ్ ఏమిటి?**
1) Bharatiya vayu sena–sashakt, saksham atmanirbhar
2) Mission excellence and lead ership
3) Strengthening Indias defe nse frontiers
4) Empowering future leaders in aviation

7. **యునిసెఫ్ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకొంటారు?**
1) డిసెంబర్ 10 2) డిసెంబర్ 11
3) డిసెంబర్ 8 4) డిసెంబర్ 15

8. **'ఆల్ వీ ఇమేజిన్ యాజ్ లైట్' ఇండో ఫ్రెంచ్ కో ప్రొడక్షన్ చిత్రానికి ఉత్తమ దర్శకురాలిగా గోల్డెన్ గ్లోబ్ అందుకున్న భారతీయ దర్శకుల్లో ఎవరు నామినేట్ అయ్యారు?**
1) పాయల్ కపాడియా
2) దివ్య ప్రభ 3) చాయా కడం
4) ప్రీదు హరూన్

9. **ఇండియా స్కిల్స్ రిపోర్ట్ 2025 ప్రకారం దేశంలో ఉపాధి కల్పనలో అగ్ర రాష్ట్రాల్లో ఏ రాష్ట్రం ర్యాంకు పొందింది?**
1) తెలంగాణ 2) కేరళ
3) తమిళనాడు 4) మహారాష్ట్ర

10. **యునెస్కో ఏ భారతీయ ఆలయాన్ని దాని పరిరక్షణ కోసం 2023 అవార్డుకు ఎంపిక చేసింది?**
1) అబత్‌శహయేశ్వర ఆలయం
2) మహబోధి ఆలయం
3) వ్రిందావన్ చంద్రోదయ ఆలయం
4) కామాఖ్య ఆలయం

11. **వాతావరణ సూచన కోసం జెన్ కాస్ట్ అనే ఏఐ మోడల్‌ను ఏ సంస్థ ప్రారంభించింది?**
1) మైక్రోసాఫ్ట్
2) ప్రపంచ బ్యాంకు
3) గూగుల్
4) వరల్డ్ మెటియోరాలాజికల్

12. **సుబారు టెలిస్కోప్‌ను ఏ దేశం నిర్వహిస్తుంది?**
1) ఫ్రాన్స్ 2) జపాన్
3) రష్యా 4) చైనా

13. **అధునాతన దీర్ఘ శ్రేణి రాడార్ వ్యవస్థ కోసం 4 బిలియన డాలర్ల ఒప్పందంపై సంతకం చేయడానికి ఏ రెండు దేశాలు సిద్ధమవుతున్నాయి?**
1) ఇండియా, చైనా
2) ఇండియా, యూఎస్ఏ
3) ఇండియా, రష్యా
4) ఇండియా, ఇజ్రాయెల్

14. **సిరియా పరివర్తన ప్రధానమంత్రిగా ఎవరు నియమితులయ్యారు?**
1) మహ్మద్ అల్ బషీర్
2) రియాద్ హిజాబ్
3) అహ్మద్ జర్బా
4) తాహిర్ అసద్

15. **జయ్‌షా స్థానంలో బీసీసీఐ తాత్కాలిక కార్యదర్శిగా ఎవరు నియమితులయ్యారు?**
1) సౌరవ్ గంగూలీ
2) దేవజిత్ సైకియ
3) రోజర్ బిన్ని
4) అరుణ్ దుమల్

సమాధానాలు

1. 1	2. 2	3. 2	4. 2
5. 3	6. 1	7. 2